





సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి -కందుకూరు




రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్

మండలంలోని కొండముడుసుపాలెం, మోపాడు సచివాలయాలను తహశీల్దార్ సీతారామయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రిజిస్టర్‌లను, రికార్డులను తనిఖీ చేసి గుర్తించిన లోపాలను సరిచేయుటకు సచివాలయ సిబ్బందికి తగు ఆదేశాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలను, సేవలను లబ్ధిదారులకు సకాలంలో అందేలా సిబ్బందికి అనేక సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా రిజిస్టర్‌లను సక్రమముగా నిర్వహించక పోవడం, సిబ్బంది కొంత మంది వివిధ పనులలో నిమగ్నమై స్పందన సమయంలో అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించారు.

సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం..

దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ,పుచ్చలపల్లిసుందరయ్యకు జిల్లా వ్యాపితంగా కార్మికులు, కర్షకులు, కష్టజీవులు ఘనంగా నివాళి అర్పించారు. 38వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని కనకమహల్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి ఉదయం నుంచే నివాళి అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా వ్యాపితంగా అన్నదానం, మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.



సుందరయ్య విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి–కోవూరు

నెల్లూరు జిల్లా కోవూరు మండలంలోని పడుగుపాడు రైల్వే గూడ్ షెడ్ లోడింగ్ అండ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్ మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం కష్టజీవుల కోసం నిరంతరం శ్రమించిన త్యాగమూర్తి సుందరయ్య అని కొనియాడారు. చిన్నపాటి పదవి వస్తేనే కోట్ల రూపాయలు సంపాదించుకునే ఈ రోజుల్లో ఆయన తన ఆస్తిని సైతం పేదల కోసం ఖర్చుపెట్టిన త్యాగజీవి అని అన్నారు. పార్లమెంటుకు సైతం సైకిల్ పై వెళ్లిన ఒకే ఒక్క మహనీయుడు సుందరయ్య, గ్రామాలలో కుల వివక్ష పోవాలని దున్నేవానికి భూమి కావాలని ఆనాటికాలంలో సహపంక్తి భోజనాలు పెట్టించారు.రైతు సంఘాలను ,కార్మిక సంఘాలను నిర్మించి, ఉద్యమాలు నడిపిన పోరాట యోధులు, భూస్వామ్య కుటుం బంలో పుట్టినా నిరాడంబర జీవితాన్ని గడుపుతూ పార్లమెంటు కు సైతం సైకిల్ పై వెళ్లిన ఘన చరిత్ర సుందరయ్యది అన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సైమన్ గో బ్యాక్ అంటూ, చిన్నతన ంలోనే ఉద్యమాలకు సారథ్యం వహించిన సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకొని పోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అన్నారు. కార్యక్రమంలో రైల్వే గూడ్ షెడ్ లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మూలం ప్రసాద్, కార్యదర్శి వెంకటరత్నం, సిఐటియు నెల్లూరు నగర కమిటీ సభ్యులు పి. వేణు, రైల్వే గూడ్స్ షెడ్ కార్మికులు, ప్రజాశక్తి శాఖ కార్యదర్శి యు.వి.రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు

కామ్రేడ్స్ సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ముత్తుకూరు ఆటో స్టాండ్‌లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, సిపిఎం ముత్తుకూరు శాఖ కార్యదర్శి చేవూరు మల్లికార్జున, ఆటో యూనియన్ మండల కార్యదర్శి తాంద్ర శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరు సెంటర్లోని కామ్రేడ్ జెక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ (నెల్లూరు) ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ జరిగింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజాలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరం లోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమ ంలో నరు కూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు పరశురామయ్య, ట్రెజరర్ శివ, కనకయ్య, భాష, గంధం వెంకటేశ్వర్లు, రమణయ్య, మారు బోయిన వెంకట శేషయ్య, అన్నం పుట్టయ్య, ఎస్.డి మున్నా, మస్తాన్, బాబు



మజ్జిగ చలివేంద్రం, ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న జిల్లా కార్యదర్శి మూలం రమేష్

○వాడవాడలా సేవా కార్యక్రమాలు
○సుందరయ్యకు నివాళులు

సుంద రయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.

మల్లికార్జునపురంలో..

పచ్చా మధు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు కాల్లిరెడ్డి రమణమ్మ పుచ్చలపల్లి సుందరయ్య సేవలను కొనియాడారు. మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేశారు. అనంతరం అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బల్లి ఏడుకొండలు, రాగి లక్ష్మయ్య, గోడా మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం

మండలంలో శుక్రవారం సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని సర్వేపల్లి , తిక్కవరపాడు, అనికేపల్లి గ్రామాలలోనిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడారు. అనం తరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. తొలుత సుందరయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తిక్కవరపాడులో గుండాల ఇరగాలయ్య,అనికేపల్లిలో ఓడూరు వెంకట కష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

'ఉపాధి'కూలీల నెత్తిన కత్తి..!

◆మండుటెండల్లో జీవన పోరాటం
◆నిబంధనలకు నీళ్లు
◆కూలీల కోసం పోరాటమే

ఉపాధి హామీ పథకం అమల్లో కేంద్ర ప్రభుత్వం నూతన విధానాలు కూలీల నెత్తిన పెట్టినట్లు అయింది. గతంలో ఉన్న ఉపాధి పథకం నియమ, నిబంధనలు మార్పు చేశారు. ప్రస్తుతం భారీ ఉష్ణోగ్రతలు , తీవ్ర ఎండల్లో కూలీలు జీవన పోరా టం చేస్తున్నారు. పురుషులు, మహిళలు కుటుంబ పోషణ కోసం ఎండను సైతం లెక్క చేయ కుండా కూలీ పనులకు పోతున్నారు. పనిచేసే చోట టెంట్లు లేవు..మెడికల్ కిట్స్ కనిపించడం లేదు. మంచినీరు, మజ్జిగ ఊసే కనిపించడం లేదు. వారానికి ఒక సారి ఇచ్చే కూలీలు కూడా సకాలంలో అందడం లేదు. ప్రశ్నిస్తే మళ్లీ కూలీకి పిలవ రని, పార్టీ నేతలకు కోపం వస్తుందని మౌనంగా బాధలు భరిస్తు న్నారు. కలెక్టర్ హరి నారాయణ ఉపాధి కూలీ పనులు, వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టారు..



వరికుంటపాడులో పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

గ్రామీణ ప్రాంత కూలీలకు ఏడాదిలో వందరోజులు పనిదినాలు కల్పించే దిశగా యుపిఎ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టంలో ప్రస్తుతం కేంద్ర ప్రభు త్వం అనేక మార్పులు తీసుకొచ్చింది. నిబంధనల పేరుతో కూలీలను ఇబ్బందులకు గురిచేస్తు న్నారు. ప్రతి వారం జాబ్ కార్డులను కూలీలు నమోదు చేసుకుంటున్నారు. గతంలో టిసిఎస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుంటుండగా ప్రస్తుతం దానిని ఎన్ఐసి కిందకు మార్పు చేశారు. గతంలో పే స్లిప్పులు వస్తుండగా ప్రస్తుతం అవి కూడా ఇవ్వడం లేదు. గతంలో డ్వామా అధికారులు పెద్ద ఎత్తున మెడికల్ కిట్స్ కొనుగోలు చేసేవారు. పనిచేసే చోట ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాథమిక చికిత్స చేసుకోడానికి అవకాశం ఉండేది. ప్రస్తుతం మెడికల్ కిట్స్ అందుబా టులో లేవు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి, పనిచేయడానికి కూడా ఇబ్బందులు ఉండడంతో పనిచేసే చోట టెంట్లు ఏర్పాటు చేయాలని నిబంధన లున్నాయి. కూలీలకు మజ్జిగ, మంచినీరు సరఫరా చేయాల్సి ఉంది. జిల్లా వ్యాపితంగా ఉపాధి పనులు వేగంగా సాగుతు న్నాయి. వింజ మూరు, ఆత్మకూరు, సంగం, వరికుంటపాడుతోపాటు జిల్లాలోని అత్యధిక చోట్ల కనీస వసతులు కల్పించడం లేదు. కనీసం నీళ్ల సదుపాయం లేదు. కూలీలే ఇళ్ల నుంచి బాటిల్స్‌ల్లో నీటిని తెచ్చుకుం టున్నారు. వరికుంటపాడు మండలం పరిధిలోని అనేక గ్రామాల్లో కూలీలు కూడా అందలేదని తెలిపారు. ప్రస్తుతం జరిగేవి కాకుండా గతేడాది చేసిన పనికి రెండు వారాలు బకాయిలు న్నాయని తెలిసింది. కింద స్థాయి అధికారులను అడిగినా ఇదిగో వస్తుంది. అదిగో వస్తుందని కాలం గడుపుతున్నారని సరస్వతమ్మ అనే మహిళా కూలీ తెలిపింది. తమ పేరు బయట పెట్టొద్దంటూ కూలీలు చెబుతున్నారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ బాధలు చెప్పినా పథకం సరిగా అమలు కావడం లేదని చెప్పినా పనికి పిలవక పోవడంతోపాటు, అధికారపార్టీ నేతలు దాడులు చేస్తారోమోననే భయం కూలీల్లో కనిపిస్తుంది. మౌనంగా పనులు చేస్తూ, కూలీలు ఇచ్చినా ఇవ్వకపో యినా జరిగిపోతుంది. గతంలో మార్చి - జూన్ వరకు 30 నుంచి 40 శాతం సమ్మర్ అలవెన్స్ కింద రూ.277 వరకు ఇచ్చే పరిస్థితులుండేవి. ఇప్పుడు అ ది కూడా ఇవ్వడం లేదు. ఉపాధి కూలీలు, సంఘం నేతలు ప్రశ్నించిన చోట ఒక్కపూట పనులు చేయిస్తున్నారు. లేదంటూ రెండు పూట్ల పనులు చేయిస్తున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రతో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు మాత్రమే ఉపాధి పనులు జరుగుతున్నాయి. కూలీ పనుల కోసం 2 నుంచి 4 కిలో మీటర్ల దూరం ఉంటే ఆటోల ఛార్జీలు కూడా కూలీలకు ఇచ్చే పరిస్థితులు ఉండేవి. ప్రస్తుతం ఆటోల ఛార్జీలు అందడం లేదని కూలీలు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేసేందుకు ఏ పనులు లేకపోవడంతో ఉపాధి పనుల వల్ల వారానికి కనీసం రూ.1200 నుంచి రూ.1400 కూలీ వస్తుందని భారీ ఉష్ణోగ్రతలతోనూ ఉన్నప్పటికీ కూలీలకు వెళుతున్నారు. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో జీవన పోరాటంతో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనులకు వెళు తున్నారు. ఇటీవల కలెక్టర్ హరినారాయణ ఉపాధి కూలీ పనులను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ వసతులు ఆరా తీస్తున్నారు. అక్కడక్కడా వసతులు కల్పిస్తున్నా ఎక్కువ చోట్ల కూలీల నెత్తిన కత్తిపెట్టినట్లు అటు కేంద్ర ప్రభుత్వ నిబంధనలు, అధికారులు ఆచరణ ఇబ్బందులుగా మారుతున్నాయి.



దేవాలయానికి విరాళం



ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణం కోసం శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, భక్తులు కలిసి అంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం పైడిపాటి శ్రీనివాసరావు భార్య వెంకట నాగమణి ఆలయ పునర్నిర్మాణంకు రూ.7,116లు సహకరించారు. ఊరే సంపత్ కుమార్ భార్య సునీత ఆలయ నిర్మాణంకు రూ.7,116లు సహకరించారు. యెనిమిరెడ్డి వెంకటరెడ్డి , మంచిరాజు మురళి పాల్గొన్నారు.

బివి రమణకు సన్మానం



ప్రజాశక్తి -కందుకూరు:అమ్మ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు, యోగ గురువు, సేవా తత్పరులు బివి రమణకు కావలి ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంస్థ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆపద్బాంధవ ఉత్తమ సేవ రత్న పురస్కారం అందజేసి సన్మానించారు. తనకు ఉత్తమ సేవారత్న పురస్కారం రావడం పట్ల ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బివి రమణ మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతోమంది పేదవారికి, మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేశానని తెలిపారు. ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహాయ సహకారాలు అందజేశారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు పలకలు నోటి పుస్తకాలు అందజేశానని తెలిపారు. తనకు ఆపద్బాంధవ సేవారత్న పురస్కారాన్ని అందజేసిన ఆపద్బాంధవ మధుకు ధన్యవాదాలు తెలిపారు. సేవా రత్న పురస్కారం అందుకున్న రమణకు బంధువులు, మిత్రులుతోటి సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

ఉపకరణాలు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు:అలింకో సంస్థ ద్వారా కందుకూరు బాలుర ఉన్నత పాఠశాలలో వికలాంగులకు ఉపకరణములు అందజేసే కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, డివైఎస్ పి .రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ

టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు న్యాక్‌బి ప్లస్ ప్లస్ గ్రేడ్ గుర్తింపు

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్‌ను నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ (న్యాక్) ప్రధాన కార్యాలయం, బెంగుళూరు వారు శుక్రవారం ప్రకటించారని ప్రిన్సిపల్ ఎం. రవికుమార్ తెలిపారు. ఈ న్యాక్ గుర్తింపు ఐదేళ్లపాటు (2028 వరకూ) అమలులో ఉంటుందన్నారు. మే 4,5 తేదీలలో ముగ్గురు సభ్యుల న్యాక్ పీర్ టీమ్ బందం కళాశాలను సందర్శించి వివిధ న్యాక్ క్వాలిటీ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వారి రిపోర్టును ప్రధాన కార్యాలయానికి సమర్పించారు. గత ఐదు సంవత్సరాలుగా కళాశాల అన్ని రంగాలలో సాధించిన ప్రగతి ఆధారంగా న్యాక్ గ్రేడింగ్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాల భవిష్యత్తులో స్వయం ప్రతిపత్తి హోదా సాధించి, రీసెర్చ్ రంగంలో నిధులు, ప్రాజెక్టులు సాధించడంలో ఈ న్యాక్ గ్రేడింగ్ ఉపకరిస్తుందని తెలిపారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు:వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శుక్రవారం ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో మొత్తం 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోజూ లాగా వీరితో ముందుగా పుస్తకాలు చదివించి, నాయకుల జీవిత చరిత్రలు రాపించి, నీతి కథలు చెప్పించారు. అనంతరం వారి ఇష్టం మేరకు నడక పోటీలు నిర్వహించారు. ఆటల్లో అలసిపోయిన విద్యార్థులకు వారి దాహాన్ని తీర్చే క్రమంలో గ్రామంలోని శ్రీ ఆడియో సెల్ షాప్ యజమాని రామాంజనేయులు చల్లటి మజ్జిగ ప్యాకెట్లను సుమారు 65 ప్యాకెట్లను పిల్లలకు అందించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు వచ్చే ఆదివారం బహుమతులు అందజేస్తారని తెలిపారు.

సుందరయ్య అడుగు జాడల్లో నడుస్తాం



వెంకటాచలంలో



ముత్తుకూరులో



నరుకూరు సెంటర్‌లో



ములుమూడిలో రక్తదానం చేస్తున్న దృశ్యం



పొదలకూరులో



ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ





ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



పడుగుపాడు గూడ్స్ షెడ్‌లో



మల్లికార్జున పురంలో



24వ డివిజన్‌లో



బుచ్చిలో



దేవరపాలెంలో



డైకాస్‌రోడ్డులో



కొడవలూరులో



ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్‌లో

ప్రజాశక్తి-నెల్లూరు

పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని కనకమహల్ సెంటర్ ప్రాంతంలో ఆయన విగ్రహానికి సిపిఎం, సిఐటియు,డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నగర, రూరల్ ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద మజ్జిగ చలివేంద్రలు, అన్నదాన కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలల్లో రొట్టెలు పంపిణీ,మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఆదర్శనీయుడు సుందరయ్య : సి.పి.ఎం

సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సిపియం 47,48వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కోటమిట్ట కూడలిలోని మహాలక్ష్మి గుడి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

రొట్టెలు పండ్లు పంపిణీ

47,48వ డివిజన్ శాఖల ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణులు, బాలింతలకు రొట్టెలు, పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

పలు డివిజన్లలలో సుందరయ్యకు నివాళి

కనకమహాల్ సెంటర్లోని సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నగర కమిటీ సభ్యులు, 47,48వ డివిజన్ కార్యదర్శి ఏ శ్రీనివాసులు, పార్టీ సభ్యులు బి కొండయ్య, పి హజరత్ బాబు, పి శ్రీధర్, జి సురేష్, టి ఈశ్వరయ్య, పి సుబ్బరాయుడు, ఏ ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు జి బాలు, కె వెంకయ్య, డి ప్రసాద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా ఆఫీసులో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు నివాళులర్పించారు.

శ్రామికనగర్ ఆటో స్టాండ్‌లో

శ్రామిక నగర్ ఆటో స్టాండ్ లో పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్టాండ్ కార్యదర్శి సయ్యద్ హమీద్, శీనయ్య, వెంకటేశ్వర్లు, నారాయణ, అక్బర్ హుస్సేన్, వీరస్వామి, మాసూమ్ వలి మాసూం వలి తదితరులు పాల్గొన్నారు

వైఎస్ఆర్ నగర్‌లో

రూరల్ 30 డివిజన్ వైఎస్ఆర్ నగర్ లో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సుందరయ్యనగర్‌లో

24వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య నగర్ సిడి బ్లాకు జాషువా నగర్ లో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్ లో జండా సెంటర్లో పుచ్చలపల్లి వర్ధంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్ర చేస్తున్న సిపిఎం నాయకులు వీర్ల శ్రీనివాసులు కరెటి నరసయ్య ఆటో సంఘం నాయకులు సురేష్ శ్యాము మల్లికార్జున్ సుధాకర్ కష్ణ సుబ్బారావు సాన కష్ణారెడ్డి ఆటో కార్మిక సంఘం నాయకులు రాజశేఖర్ భాష మొదలగు వారు పాల్గొన్నారు

21వ డివిజన్‌లో

దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఉద్యమ నిర్మాత, పేద ప్రజల ఆశాజ్యోతి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా 21 డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం చలివేంద్రం ఏర్పాటు చేశారు.

ఆర్‌టిసి ఆటోస్టాండ్ ప్రాంతంలో

మచ్చలేని మహామనీషి పుచ్చలపల్లి సుందరయ్య 38 వ వర్ధంతి సందర్భంగా ఆర్‌టిసి ఆటో స్టాండ్ వద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిపిఎం కార్యదర్శి బత్తాల కిష్టయ్య సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ కార్యదర్శి కిన్నెర కుమార్ రూరల్ ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు శ్యాంసన్, సంపత్ , దాసు , స్టాండ్ అధ్యక్షులు సుబ్బయ్య , కార్యదర్శి వెంకీ పాల్గున్నారు

డైకాస్ రోడ్డు సెంటర్‌లో

స్థానిక 32వ డివిజన్, డైకాస్ రోడ్డు సెంటర్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్‌కె ఖలీల్, ఎస్‌డి రఫీ అహ్మద్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండా ప్రసాద్, శంషాద్, ఎం సుధాకర్, మీరా, ఎన్‌సిసి కాలనీ శాఖ కార్యదర్శి ఎస్.కె షాన్వాస్, ఎస్‌కె బాజావలి నాయకులు పాల్గొన్నారు.

రూరల్ మండల పరిధిలో

రూరల్ మండలంలోని పొట్టే పాలెం, దేవరపాలెం ములుమూడి, సౌత్ మోపూరు, కందమూరు, మట్టెంపాడు గ్రామాలలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో మజ్జిగ చలివేంద్రాలు నిర్వహించారు. పొట్టేపాలెం గ్రామంలో పాల్గొన్న సిపిఎం సీనియర్ నాయకులు పొట్టి పాలెం చంద్రమౌళి మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల నాయకులు ముత్యాల నాగయ్య ఎడవల్లి రమణయ్య విరువూరు వెంకటర మణయ్య, ముత్యాల ఆ దెయ్య, దువ్వూరు వెంకటసుబ్బయ్య పలికిల రమణయ్య పాల్గొన్నారు. దేవరపాలెం గ్రామంలో ఎగోలు భాస్కర్, సాంబయ్య ,చిన్న శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. సౌత్ మోపూర్ గ్రామంలో బాలు ఆదిశేషయ్య జాన లక్ష్మీ ప్రసాదు పేరత్తూరు నాగరాజు పల్లవరపు దయాకర్ తదితరులు పాల్గొన్నారు. కందమూరు గ్రామంలో పర్చూరు ప్రభాకర్ , పోలేపల్లి పెంచలయ్య, సీనయ్య పాల్గొన్నారు. మట్టంపాడు గ్రామంలో గుంటి నాగరాజు, గుడి రవీంద్ర చెరుకూరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో రక్తదానం

పుచ్చలపల్లి సుందరయ్య గారి 38వ వర్ధంతి సందర్భంగా యునైటెడ్ మెడికల్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధం సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాల (జిజిహెచ్) లోరక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు.

పొదలకూరు

సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి సిపిఎం, సిఐటియు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, మండల కార్యదర్శి బి.మనోహర్ లు మాట్లాడారు.కార్యక్రమంలో మనీ, వెంకటేశ్వర్లు, రంగయ్య, పెంచలయ్య, ప్రసాద్, ఈశ్వరయ్య, సంపూర్ణమ్మ, రాణి, శ్రావణి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ములుముడిలో

నెల్లూరు రూరల్ మండలంలోని ములముడి గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సిపిఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అట్లా అనిల్ కుమార్, ఎస్‌కె అమీర్ బాషా, అట్ల విజయకుమార్, రాపూర్ రమేష్, పులి మురళి, ఎస్‌కె అబ్దుల్లా, మురళి, సుమంత్, అట్ల దినేష్, నాశన శ్రీకాంత్ పాల్గొన్నారు.

గుడ్లూరు

గుడ్లూరు సిఐటియు తోపుల్ దగ్గర పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి శు క్రవారం నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది.కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు దామ కష్ణయ్య, కొట్టే వెంకయ్య, కొమరగిరి అంజయ్య, కొణిదెల మాలకొండయ్య , కోటేశ్వరరావు, గడ్డం రాజేష్, తడకలూరు ఓంకార్, మన్యం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–వలేటివారిపాలెం

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో పోకూరులో శుక్రవారం జరిగింది. సచివాలయం వద్ద సిఐటియు జెండాను జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సరస్వతి ఆవిష్కరించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి కెవిపిఎస్ జిల్లా కమిటీసభ్యులు గుండ్లతోటి మాధవమూర్తి పూలమాల వేసి నివాళు లర్పించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో దువ్వూరి జాన్, పర్రె భాస్కరరావు, పి లక్ష్మీరాజ్యం, ఎ శ్రీహరి,, ఆశమ్మ, దానమ్మ, జయంపు జాలయ్య, యుటిఎఫ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్‌బారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

21,22 తేదీల్లో శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ముత్తుకూరు : 21, 22 తేదీల్లో సర్వేపల్లి నియోజకవర్గ ప్రాంతీయ శిక్షణ తరగతులను ముత్తుకూరులోని శ్రామిక భవనంలో రెండు రోజుల పాటు పార్టీ సభ్యులకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల అంకయ్య శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్లాసులను ప్రారంభించనున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ క్లాసులను జయప్రదం చేయాలని కోరారు.

'యువగళం'లో ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 104వ రోజు శుక్రవారం నంద్యాల జిల్లాలో కొనసాగింది. బనగానపల్లి నియోజకవర్గంలోని బంగుటూరు గ్రామ పరిధిలో శుక్రవారం కొనసాగిన పాదయాత్రలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇటీవల నారా లోకేష్ పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని నారాలోకేష్‌కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

'యువగళం'లో మాలేపాటి

ప్రజాశక్తి-కావలి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర బనగానపల్లి నియోజకవర్గంలో టిడిపి ఇన్‌ఛార్జి బిసి జనార్దన్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పాదయాత్రలో పాల్గొన్నారు. పెద్దమ్మ దేవస్థానం నుండి బంగుటూరు గ్రామం మీదుగా సాగుతున్న అశేష జన సంద్రంగా మారిన పాదయాత్రలో ఆయనవెంట నడిచారు.

నగర పంచాయతీలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-అల్లూరు: మండల కేంద్రం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వైసిపి నియోజక నాయకులు నీలం సాయికుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇదొక మహత్తర కార్యక్రమమని పేర్కొన్నారు. ఎప్పటికే భానుడు భగభగతో ప్రజలు అల్లాడుతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఫణి కుమార్, ఏఈ వినోద్, వైసిపి నాయకులు ఉస్మాన్ షరీఫ్, చెంచాలి శ్రీనివాసులు తదితరులున్నారు.

'కాకర్ల' ఆధ్వర్యంలో వైద్య సేవలు

ప్రజాశక్తి-సీతారామపురం: సీతారామపురంలోని కొంకటి ఆఫీస్ సమీపాన ఉన్న మైదానంలో శుక్రవారం సుమారు 160 మంది వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రక్త నమూనాలు సేకరించి, వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. 88 మందికి కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకున్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ భాగ్యమ్మ, ముత్యాల వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచుల నల్లిరామయ్య, పిచ్చిబోయిన రమణయ్య, రఘు, కిరణ్, విజయ్, రాజేష్, గాంధీ, శ్రీను, సింగాల సుబ్బయ్య, ముత్యాల సుమన్, తిరుపతయ్య, కన్న, బుజ్జి(ప్రభాకర్), కరుణ, రఘు రాముల పాల్గొన్నారు.

పర్యావరణహితంగా ఉండాలి

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రతిఒక్కరూ పర్యావరణహిత జీవనశైలి అలవర్చుకోవాలని అటవీశాఖ సిబ్బంది తెలిపారు. శుక్రవారం మిషన్ లైఫ్ అవగాహనలో భాగంగా సీతారామపురంలో పర్యావరణ హిత జీవన శైలి పై అవగాహన కార్యక్రమాన్ని సర్పంచి కె.భాగ్యమ్మతో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్‌బిఒలు భాషా మహమ్మద్, గౌతమ్, సతీశ్ తదితరులున్నారు.

21న ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి : ఆర్యవైశ్యుల అభివృద్ధి, సంక్షేమం, భద్రత, సమైక్యత పలు అంశాలపై చర్చించేందుకు 21న ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మెంటా వీరభద్రం గుప్తా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రైల్వే రోడ్డులో ఉన్న 'జర్నలిస్ట్ క్లబ్' లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నేతలు భవనాసి సురేష్‌బాబు, తమ్మిరెడ్డి వాసు, పోతుగంటి శ్రీకాంత్, అన్నపూర్ణశ్రీను, చవల రామకృష్ణ, కర్నాటి సుబ్బారావు, కోట రమేష్, గాదంశెట్టి రవి, దరిశి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమిష్టిగా పని చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ప్రభుత్వానికి మంచిపేరు వచ్చే విధంగా సచివాలయ సిబ్బంది వాలంటీర్ల సమిష్టిగా పనిచేయాలని ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్ర వారం ఎంపిడిఒ సి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాసిలిలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చెలికా రమా, పంచాయతీ కార్యదర్శి పద్మిని, వైసిపి నాయకులు గిరి నాయుడు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని పలు సమస్యలపై మండల ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపిపి మండల అధ్యక్షుడు తాళ్లూరు వెంకటప్రసాద్ నాయుడు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : జూన్ 5 లోపల పాఠశాలలో పెయింటింగ్ అన్ని రకాల పనులు పూర్తి అవ్వాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల గడ్డంవారిపల్లి, ఎంపిపిఎస్ కుర్రపల్లిలో జరుగుతున్న మనబడి నాడు-నేడు ఫేస్ -2 పనులు పూర్తి నాణ్యతను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.శీనయ్య, ఎలీషా, తదితరులున్నారు.

వలంటీర్లకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వుంటూ, ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సకాలంలో చేరవేస్తున్న వాలంటీర్లను ప్రతి ఒక్కరూ అభినందించాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. శుక్రవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

22న వలంటీర్లకు వందనం

ప్రజాశక్తి-ఉదయగిరి : 22 నుండి 27 వరకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక వాలంటీర్లకు వందనం కార్యక్రమం 17 పంచాయతీ సచివాలయంలో జరుగుతాయని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. వందనం కార్యక్రమాలు 22 నుండి 27 వరకు నిర్వహించామని తెలిపారు.

బయోమెట్రిక్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి : సచివాలయ సిబ్బంది 50 శాతం బయోమెట్రిక్ హాజరు శాతం గ్రామ వాలంటీర్ తప్పనిసరి ఉండాలని ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్స్ బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శిల్ప, మండల కోఆర్డినేటర్ షేక్.గాజుల ఇమ్రాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పగటి కలల్లో చంద్రబాబు

ప్రజాశక్తి-పొదలకూరురూరల్ : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుం దని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పగటి కలలు కంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మండలంలోని పొట్లపూడి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. విజయ డైరీ మాజీ చైర్మన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని నలదలపూరు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జులమూరి లక్ష్మీనరసింహం, మోదేపల్లి నారాయణ, నవులూరి కృష్ణయ్య, ఆత్తోట వెంకటేశ్వర్లు, రవి, రంగస్వామి, కంద్రా శ్రీను, రూపినేని మహేశ్వరరావు పాల్గొన్నారు.

వికలాంగుల మధ్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి -కందుకూరు : 'పేదవారి ఆకలి తీర్చే దిశగా కందుకూరు శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అన్నదాన సుభిక్షమ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైజాగ్ వాస్తవ్యులైన చిలుకూరి అమ్మ భగ్య గోలకొండ సురేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలకు సాయంత్రం అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రావ్వ శ్రీనివాసులు, వీరబ్రహ్మం మణికంఠ పాల్గొన్నారు.

ఎస్పి కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఎస్‌పి కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని ఎస్‌పి డా.కె. తిరుమలేశ్వర్ రెడ్డి నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బంది నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్.పి.తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సుందరయ్యకు ఘన నివాళులు

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని బసవారెడ్డి శంకరయ్య భవనం, సిపిఎం కార్యాలయంలో శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆయన చేసిన సేవలు, త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం అల్లూరు టౌన్ శాఖ కార్యదర్శి షేక్ అబ్దుల్ రషీద్, కంచుపాటి విజయలక్ష్మి, నేతగాని రమణయ్య, సుధాకర్, వాసా రఘురామరెడ్డి, ఆదెయ్య తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : కమ్యూనిస్టు సిద్ధాంతాలను అవలంభిస్తున్న వారికి పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శమని మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య అన్నారు. సుందరయ్య 38వ వర్ధంతి పురస్కరించుకొని బోగోలు మండలం ఇబ్రహీంపేటలో ఉన్న సిపిఎం కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు రెహనాబేగం మాట్లాడారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్ కే అన్వర్ భాషా, సీనియర్ కామ్రేడ్లు ఉప్పాల యానాదయ్య, కడనూతల శాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య, మెకానిక్ అఖిల్, బాల భాస్కర పార్సెల్ సర్వీస్ దయాకర్ రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బడుగుల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా నాయకులు ముత్యాల గురునాథం అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 32వ వర్ధంతి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం సిపిఎం కార్యాలయంలో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రంన్ని మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, రైతు సంఘం నాయకులు ఆరి మాల్యాద్రి, సిపిఎం నాయకులు బాబు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సంగం బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం మండల కార్యదర్శి అన్నెం సురేష్ ఆధ్వర్యంలో మహానేత సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన వర్ధంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి గంగవరపు సుజాత, పార్టీ సభ్యులు తోనేటి పెంచలయ్య, షేక్ గౌస్ సాహెబ్, బత్తూరు రామకృష్ణ పాల్గొన్నారు.

అన్నారెడ్డిపాలెం, దువ్వూరు గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తోడేటి వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మోచర్ల వెంకట రమణయ్య, కోటపురి గాంధీ, అనపల్లి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడారు. అనంతరం వచ్చిన వారికి మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్‌ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, భవన నిర్మాణం సంఘం కార్యదర్శి జాన్సన్, గంగినేని తిరుపతి, రామయ్య, సుధాకర్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మి, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పోలయ్య, సిపిఎం సీనియర్ నాయకులు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా కొడవలూరు నార్త్ రాజుపాలెం సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్ మాట్లాడుతూ సుందరయ్య మహోన్నతమైన వ్యక్తిని కార్మికులు పేద ప్రజల కోసం అణగారిన వర్గాల కోసం బాగు కోసం కృషి చేసిన మహానేతని కొనియాడారు. సిఐటియు మండల కమిటీ కార్యదర్శి తలారి నరసింహ, ఎస్ అజయ్ కుమార్, బిచ్చు విజయ్, జి సుకుమార్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్ర పటానికి సిపిఎం, జెవివి నాయకులు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రారంభించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్టు మార్కిస్టు పార్టీ నిర్మాత దేశ ప్రజల సమస్యలపై పోరాడిన మహానేత సైకిల్ మీద పార్లమెంటుకి వెళ్లి, అన్ని రంగాల ప్రజల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడిన అమరజీవి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.వెంకయ్య, వై.క్రిష్ణమోహన్, జి.మదూసుధన రావు, టి.సుబ్బరామశర్మ, కందికట్టు నారాయణ, సిఐటియు నాయకులు వి.మల్లికార్జున రావు, షేక్.అమీర్‌బాషా,, కె.జాన్, జెవివి నాయకులు ఆకుల రమణయ్య, తోట వెంకటేశ్వర్లు, పి.జానకిరామ్, కే.హరి నారపరెడ్డి, లోకసత్తా నాయకులు మాలకొండారెడ్డి, ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ. నాయకులు వి.సాయి, పి.అజయ్, ఉదయ్, కె.చెన్నయ్య, మోతే సాయితో పాటు సిపిఎం ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.


సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా కోవూరు బజార్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ సుందరయ్య మహోన్నతమైన వ్యక్తి అని, కార్మికులు పేద ప్రజల కోసం అణగారిన వర్గాల కోసం బాగు కోసం కృషి చేసిన మహానేత అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ గండవరపు శేషయ్య, సుబ్బారావు, బాబు, సురేంద్ర, రమేష్, చాన్‌బాషా, సురేష్, అప్రోచ్, గోవర్ధన్, శివ, మాబాషా, మణి, పెద్దన్న, మోహన్, చిన్నమ్మ, రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని డాక్టర్ సుబ్బరాయుడు హాస్పిటల్ వద్ద దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ సుబ్బరాయుడు వేము పెంచలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, సంధాని రహంతుల్లా, ల్యాబ్ సలీం, కింగ్ సుభాని, షబ్బీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్, డివైఎఫ్ఐ, సిపిఎం అధ్వర్యంలో మండలంలోని ఇందుకూరుపేట ఆటోస్టాండ్ దగ్గర అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మారుబోయిన రాజా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సుందరయ్య అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె.చాన్‌బాషా, ఉపాధ్యక్షులు మనోహర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి, వెంకయ్య, నరకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరుశు రామయ్య, ఆటో యూనియన్ కార్యదర్శి వాసు, నరసింహులు పార్టీ సభ్యులు బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి శుక్రవారం ఘనంగా స్థానిక పంచాయతీ బస్టాండ్‌లో సిపిఎం, రైతు సంఘం, సిఐటియు నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు వంతులు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం యువకులకు స్పూర్తిదాయకమన్నారు. ఆయన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి సేవ చేశారని అభివర్ణించారు. అనంతరం మజ్జిగను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్ధీన్‌బాషా, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరావు, ఎస్‌ఎఫ్ఐ నాయకులు జై వి కృష్ణ, మధు, సురేష్, నాయకులు సుదర్శన్, వెంకటేశ్వర్లు, రవి, ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రమణయ్య, రైతు నాయకులు పి వెంకటేశ్వర్లు, మహిళా సంఘ కార్యదర్శి కే విజయ, అవాజ్ కమిటీ నాయకులు ఎస్.కె.నాయబ్ రసూల్, ఆటో ర్యాలీ యూనియన్ హమాలీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సమావేశాలు జలదంకి బ్రాహ్మణ క్రాక, జమ్మలపాలెం గ్రామాలలో నిర్వహించారు. జమ్మలపాలెంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి అడపాల సురేష్ సుందరయ్య పటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మహిళా కార్యకర్త బుజ్జమ్మ ఆటో యూనియన్ కార్మికులు మధు తదితరులు పాల్గొన్నారు. జలదంకి సురే చెంచు రెడ్డి భవనంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ఎం.ఆంథోనిబాబు అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బత్తల నరసింహ సుందరయ్య పటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడారు. బ్రాహ్మణ క్రాక గ్రామంలో పార్టీ శాఖ కార్యదర్శి గడ్డం మాల్యాద్రి సుందరయ్య పటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. తదుపరి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డం విజయమ్మ, బలంకయ్య, తదితరులు పాల్గొన్నారు. జలదంకి కార్యక్రమంలో మారుబోయిన కొండమ్మ, కుట్టుబోయిన మాధవ, కె.శ్రీనయ్య, బాల బాలికలు పాల్గొన్నారు. తదుపరి మజ్జిగ బిస్కెట్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-దగదర్తి : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను దగదర్తి జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రం, అనంతవరం, దామవరం, నారాయణపురంలో వేడుకలను శుక్రవారం సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాదాల రాము, విద్యా చరణ్, విజయ్ కుమార్, క్రర పోలయ్య, ఒంటేరు సుధాకర్, గోపసాని రమేష్, మంద మహేష్, మంద సీనయ్య, మారుబోయిన వెంకయ్య, చల్లా మాల్యాద్రి, గొల్లపల్లి వెంకటరమణయ్య, దగదర్తి, నారాయణపురం, అనంతపురం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ ప్రజలే ప్రాణంగా.. ఉద్యమమే ఊపిరిగా.. ఆశయాలే గీటురాయిగా... ఆదర్శానికి ఆకారంగా కడదాకా నడయాడిన కమ్యూనిస్టు వైతాళికుడు తెలంగాణ రైతన్న సాయుధ పోరాట సారథి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి కార్యక్రమాలను సిపిఎం, కెవిపిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఎస్ఆర్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం నాయకులు షేక్ సంధాని, ఎం.నాగేంద్ర, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి, లాయర్ శేషారెడ్డి, చెర్లో సుబ్బరామిరెడ్డి, కెవిపిఎస్ నాయకులు పెంచలయ్య, వెంకటయ్య, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు. **మురుగళ్ల గ్రామంలో** సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టి రాము, జి పెంచలయ్య, పి వెంకటేశ్వర్లు, టి.నరసింహులు, టీ పెంచలరావు, పి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు ఘనంగా పార్టీ నాయకులు తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొని మజ్జిగ చలివేంద్రం మంచినీళ్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాటుబాంబు పేలి ఆవుకు గాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని కనియంపాడు పెద్ద చెరువులో శుక్రవారం నాటు బాంబులు కలకలం చోటు చేసుకుంది. గుర్తుతెలియని కొందరు వ్యక్తులు అడవి పందులు కోరకు నాటు బాంబులు పెట్టినట్లు స్థానికులు సమాచారం మేరకు.. గురువారం సాయంత్రం అటుగా వెళ్లిన కొన్ని ఆవులలో ఒక ఆవు నాటుబాంబును కొరకడంతో నోరు పగిలి తీవ్ర రక్తస్రావం ఏర్పడింది. యజమాని పొలిబోయిన కొండయ్య దెబ్బతిన్న ఆవును చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలల గర్భంతో ఉందని సుమారు రూ.70వేల చేస్తుందని ఆయన వాపోయారు. నాటు బాంబులు పెట్టిన వ్యక్తులను పట్టుకొని ఇలాంటి మరొక మూగ జీవి మృత్యువాత పడకుండా కఠినంగా శిక్షించాలని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-సంగం : మండలంలోని తరుణవాయి గ్రామంలో గిరిజన కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో చౌటూరి పోలయ్య అనే వ్యక్తి పూరిల్లు దగ్ధమైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ సమయంలో ఇంటి యజమానులు కూలి పనులకు వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన గ్రామానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది స్థానికుల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. లక్ష రూపాయలపైన ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. ఇల్లు పూర్తిగా దగ్ధమైపోవడంతో భాదితులు కట్టుబట్టలతో రోడ్డున పడి బోరున విలపించారు. బాధిత గిరిజన కుటుంబాన్ని ఆదుకుంటామని సర్పంచ్ శోభాబాలనాయుడు హామీనిచ్చారు.

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఏర్పేడు (565)జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల మేరకు... సోమశిల ఇసుక రీచ్ నుండి అధిక లోడుతో అతివేగంగా వస్తున్న ట్రిప్పర్ రహదారిపై వెళ్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో బోల్తా పడింది. ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలూకాగా మర్రిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయపడిన వ్యక్తి చుంచులూరుకు చెందిన వారుగా గుర్తించారు. ఆటో వెనుక భాగం పాక్షికంగా దెబ్బతినింది.

డార్విన్ సిద్ధాంతం తొలగింపు దారుణం

పజాశక్తి-నెల్లూరు : డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల నుంచి తొలగించడం దుర్మార్గమని, ప్రభుత్వం తప్పుడు సిద్ధాంతంగా వక్రీకరించేందుకు మళ్లీ మతో న్మాదులు చేస్తున్న ప్రయత్నాలు తిప్పి కొట్టాలని, డార్విన్ సిద్ధాంతాన్ని సీబీఎస్సీ పాఠ్యాంశాలలో కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ హర్ష, పి.శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాబోయే తరాలన్నీ తమలాగే అజ్ఞానవంతులు కావాలని నిర్ణయాలు తీసుకుంటున్నారని, పైగా వీరు 'రేషనలైజేషన్' అనే పదం ఉపయోగిస్తున్నారని తెలిపారు. అసలు ఆ పదం ఉపయోగించే అర్హత తమకు ఉందా లేదా అని కూడా వారు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఎన్‌సిఇఆర్‌టి తొలగించిన పాఠాలను తిరిగి చేరుస్తామని కేరళ ముఖ్య మంత్రి విజయన్ కేంద్రానికి లేఖ రాశారు. జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించి, దానిస్థానంలో సృష్టి వాదాన్ని జొప్పించాలని అధికార పార్టీ ప్రయత్ని స్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ ఆత్మకూరు కార్యదర్శి బాలాజీ, నెల్లూరు నగర్ కార్యదర్శి వి, నరేంద్ర రూరల్ అధ్యక్షులు ఎన్ సుకుమార్, వెంకటాచలం ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి కిరణ్ కిషోర్, అమ్మురుల్ల, తదితరులు పాల్గొన్నారు.

'బిఎంఆర్' సేవలు కొనసాగించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన బీద మస్తాన్ రావు చారిటబుల్ ట్రస్ట్ నీటి సేవలను కొనసాగించాలని మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో బోగోలు మండల ప్రజల దాహార్తి తీర్చేందుకు తక్కువ ధరకే మినరల్ ప్లాంటును ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్న సందర్భంలో గత కొన్ని రోజుల నుండి మోటారు సాంకేతిక లోపం కారణంగా నీటి సేవలు నిలిపివేయడంతో బోగోలు మండలంలోని ప్రజలు నీటికి చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. బి.ఎం.ఆర్ ట్రస్ట్ పేరుతో నీటి సేవలు నిలిపివేయడంతో బోగోలు మండలంలో మినరల్ ప్లాంట్ యజమానులు ధరలు పెంచి అమ్ముతున్నారని, అసలే మేలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు మినరల్ వాటర్ కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు చారిటబుల్ ట్రస్ట్ నీటి సేవలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు, ఎస్.కె అన్వర్ బాషా, కడనూతల శాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య ఉన్నారు.

ఆరోగ్య సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు

సాధారణ, అసాధారణ (సిడిఎన్‌సిడి) వ్యాధులపై జరుగుతున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ బాబు ఆదేశించారు. మండలంలోని కమ్మపాలెం సబ్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సర్వే పూర్తయితే దాని ఆధారంగా ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డు మంజూరు చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున తగిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. వేసవిలో వడదెబ్బలపై గ్రామాలలో అవగాహన కల్పించి వడదెబ్బల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురై వచ్చిన వారికి సకాలంలో వైద్యం అందించేలా తగిన మందులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయనవెంట ఎఎన్ఎం రాధమ్మ ఉన్నారు.

ఉపాధి కూలీ వేతనం పెంచాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


మాట్లాడుతున్న డ్వామా పీడీ

ఉపాధి కూలీలకు తప్పని సరిగా రోజుకు రూ.272 వేతనం వచ్చే విధంగా ఎక్కువ సేపు కూలీ పని చేయాలని నెల్లూరు డ్వామా పిడి డి.వెంకట రావు తెలిపారు. శుక్రవారం ఆయన ఆత్మకూరు మండలంలోని వాసిలిలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎన్‌ఆర్‌ఇజిఎస్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, కావున అందరూ కలిసి సమిష్టిగా పనిచేసి లేబర్ వేజ్, మాన్‌డేస్ పెంచాలని, ప్రస్తుతం వేసవి దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని, ఉదయం పూట ఎక్కువ సేపు చేయలేక పోతే సాయంకాల పనిచేసి గిట్టుబాటు కూలీ తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామం నుంచి పని దూరం ఎక్కువ ఉంటే రోజుకు రూ.25 ఆటో ఛార్జి ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, ఎ.పి.డి. శంకర్ నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ బాబు, సహాయకులు మధుసూదన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంటు వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ పథకం పనులను శుక్రవారం స్థానిక ఎంపిడిఒ పి.ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని సర్వరాబాద్‌లో జరుగుతున్న ఎంఐ ట్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన వేతనం రూ.272 ప్రతి ఒక్కరూ కొలతల ప్రకారం పనిచేసి పొందాలని కూలీలకు సూచించారు. వేసవి దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 గంటల లోపు పనులను ముగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

పలువురికి అవార్డులు అందజేత

సేవాగుణం ఉన్న పాదర్తి నాగరాజుకి ఘన సన్మానం

ప్రజాశక్తి-కావలి : ఎ.వి.ఎస్. కళ్యాణ మండపంలో శుక్రవారం "ఆపద్బాంధవ సేవ ట్రస్ట్" ఆధ్వర్యంలో "ఉత్తమ సేవారత్న పురస్కార" మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాదర్తి నాగరాజును వాసవి క్లబ్, శ్రీ పొట్టి శ్రీరాములు సేవాసమితి, ఆర్య వైశ్య సంఘం, జర్నలిజం, వివిధసంస్థల ద్వారా కావలి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు విశిష్ట సేవలందించినందుకు కావలి పట్టణ ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులైన ఎం. మధుసూదన్ రావు చేతుల మీదుగా"ఆపద్బాంధవ ఉత్తమ సేవా రత్న పురస్కార" అవార్డునిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు.

'కానగల'కు ఉత్తమ సేవారత్న అవార్డు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం పాతాళ్లపల్లి గ్రామానికి చెందిన ఆగ్నేష్ మల్టీ పర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు, హ్యూమన్ రైట్స్ ఆఫెన్సూ కంట్రోల్ కమిటీ జిల్లా చైర్మన్ కానగల వెంకట రమణయ్యను ఎవిఎస్ కళ్యాణ మండపంలో ఆపద్బాంధవ ఉత్తమ సేవారత్న అవార్డుతో సన్మానించారు.

తురక విజయ కుమారికి ఉత్తమ సేవారత్న అవార్డు



ప్రజాశక్తి-పొదలకూరు : తోడేరు గ్రామ పంచాయతీ శాంతి నగర్‌కు చెందిన తురకా.విజయ కుమారికి ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వారు ఆపద్బాంధవ ఉత్తమ సేవా రత్న అవార్డుతో సన్మానించారు. కార్యక్రమంలో ఆపద్బాంధవ సేవాసంస్థ ఫౌండర్ మధుసూదనరావు, ఆర్‌డిఒ శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహశీల్దారు మాధవరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ ఢాకారపు రవిప్రకాష్ పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.